रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది


| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
|---|---|---|---|---|
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, భ. 1923 శక | సంపుటము. 12 |


**MINISTRY OF LAW AND JUSTICE**

**LEGISLATIVE DEPARTMENT**

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh, Shu 1922 Saka*

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1940 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శు. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్‌ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్స్) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొపెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# దక్షిణ భారత హిందీ ప్రచారసభ చట్టము, 1964

## (1964 లోని 14వ చట్టము)

(12 మే, 1964)

**ప్రస్తుతము మద్రాసులో రిజిస్టరు చేయబడిన కార్యాలయమును కలిగియుండి, దక్షిణ భారత హిందీ ప్రచార సభ అని అనబడు సంస్థను జాతీయ ప్రాముఖ్యముగల సంస్థగ ప్రఖ్యానించుటకును, దానికి సంబంధించిన కొన్ని విషయములను గూర్చి నిబంధనలు చేయుటకును అయిన చట్టము**

భారత గణరాజ్యము యొక్క పదున్నైదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును దక్షిణ భారత హిందీ ప్రచారసభ చట్టము, 1964 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయు తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "జ్ఞాపన పత్రము" అనగా దక్షిణ భారత హిందీ ప్రచారసభకు సంబంధించి, సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద మద్రాసు జాయింటు స్టాకు కంపెనీల రిజిస్ట్రారువద్ద దాఖలు చేయబడిన సంస్థాపన పత్రము అని అర్థము;

(బి) "నియమములు మరియు వినియమముల"లో సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుచు సభ ఏ నియమమును లేక వినియమమును చేయుటకు సమర్థమైనదో ఆ నియమము లేక వినియమము, అది ఏ పేరుతో పిలువబడినదైనను, చేరియుండును, అయితే నియమములు మరియు వినియమముల క్రింద సభ యొక్క కార్యనిర్వహణ కొరకు చేయబడిన ఏవేని ఉపవిధులు లేక స్థాయీ ఉత్తరువులు చేరియుండవు;

(సి) "సభ" అనగా సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద రిజిస్టరు చేయబడిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ అని అర్థము.

3. దక్షిణ భారత హిందీ ప్రచారసభ అనబడు సంస్థ యొక్క ఉద్దేశములను బట్టి అది జాతీయ ప్రాముఖ్యముగల సంస్థయైయున్నందున దక్షిణ భారత హిందీ ప్రచార సభను జాతీయ ప్రాముఖ్యముగల సంస్థయని ఇందుమూలముగ ప్రఖ్యానించడమైనది. దక్షిణ భారత హిందీ ప్రచార సభను జాతీయ ప్రాముఖ్యము గల సంస్థగా ప్రఖ్యానము చేయుట.

సభచే పట్టములు (డిగ్రీలు), అర్హతా పత్రములు (డిప్లొమోలు) మరియు ధృవ పత్రము (సర్టిఫికేటు) ఈయబడుట.

4. విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను చట్టము, 1956లో లేక తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమియున్నప్పటికిని, హిందీ భాషలో లేక హిందీ భాషా బోధనలో ప్రావీణ్యమును గురించి ఆ సభచే ఎప్పటికప్పుడు నిర్ధారణ చేయబడునట్టి పరీక్షలను జరిపి డిగ్రీలను, డిప్లొమోలను మరియు సర్టిఫికేట్లను ఆ సభ ఒసగవచ్చును.

లెక్కలు మరియు ఆడిటు.

5. (1) ఆ సభ సరియైన లెక్కలను మరియు అందుకు సంబంధించిన ఇతర రికార్డులను వ్రాసి ఉంచవలెను మరియు కేంద్ర ప్రభుత్వము విహితము చేయునట్టి ప్రరూపములో బ్యాలెన్సు షీటుతోసహా వార్షిక లెక్కల వివరణను తయారుచేయవలెను.

(2) సభ యొక్క లెక్కలు కనీసము సంవత్సరమున కొకసారి, చార్టర్డ్ అకౌంటెంటుల చట్టము, 1949 యొక్క అర్థము ప్రకారము ఆ వృత్తిలో ఉన్నట్టి సభచే వార్షికముగ నియమించబడునట్టి చార్టర్డ్ అకౌంటెంట్‌చే ఆడిటు చేయబడవలెను:

అయితే ఆ సభా సభ్యుడైన ఏ ఛార్టర్డ్ అకౌంటెంటుగాని అట్టి సభ్యునితో భాగస్వామ్యము కలిగియున్న ఏ వ్యక్తిగాని ఈ పరిచ్ఛేదము క్రింద ఆడిటరుగా నియమింపబడుటకు అర్హుడు కారాదు.

(3) ప్రతి ఆడిటరుకు, తన కర్తవ్య నిర్వహణలో, యుక్తమైన అన్ని వేళలందు సభయొక్క లేక దాని ఏదేని కమిటీ, పరిషత్తు, మండలి లేక శాఖ యొక్క రిజిస్టర్లు, లెక్క పుస్తకములు, రికార్డులు మరియు ఇతర దస్తావేజులు అందుబాటులో నుండవలెను.

(4) ప్రతి సంవత్సరాంతమున, ఆచరణీయమైనంత త్వరలో ఆడిటర్లు తమ రిపోర్టును సభకు సమర్పించవలెను మరియు దాని నకలు నొకదానిని కేంద్ర ప్రభుత్వము సమాచారము కొరకు కూడ పంపవలెను.

సభచే తీసికొనబడు కొన్ని చర్యలకు కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదము ఆవశ్యక మగుట.

6. సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860లో లేక జ్ఞాపన పత్రములో, లేక నియమములు మరియు వినియమములలో ఏమియున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో తప్ప, సభ,-

(ఎ) ఏ ప్రయోజనముల కొరకు అది స్థాపింపబడినదో, లేక ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహితపూర్వము ఏ ప్రయోజనముల కొరకు అది ఉపయోగింపబడుచుండినదో, ఆ ప్రయోజనములలో దేనిని కూడ మార్చుట, విస్తరించుట, లేక తగ్గించుట చేయరాదు, లేక ఏదేని ఇతర సంస్థ లేక సంఘముతో పూర్ణత:గాని భాగత:గాని తనంతతాను సమ్మిళితము కారాదు; లేక

(బి) జ్ఞాపనపత్రము, లేక నియమావళి మరియు వినియమములను ఏ రీతిలోను మార్పు లేక సవరణ చేయరాదు; లేక

(సి) విఘటన చేయబడరాదు.

చేయబడిన పని మొదలైన వాని పునర్విలోకనము.

7. (1) కేంద్ర ప్రభుత్వము, సభను సంప్రదించిన పిమ్మట, ఈ క్రింది ప్రయోజనములన్నింటి కొరకు, లేక వాటిలో కొన్నింటి కొరకు నియామకము చేయుటకు సబబని తమకు తోచినంత మంది వ్యక్తులతో ఒకటి లేక అంతకంటె ఎక్కువ కమిటీలను ఏర్పరచవచ్చును, అవేవనగా,-

(ఎ) ఏదేని నిర్దిష్ట కాలావధిలో సభచేసిన పనిని మరియు దాని ప్రగతిని పునర్విలోకనము చేయుట; మరియు

(బి) సభచేసిన పనిని మూల్యాంకనము చేయుట.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పరచబడిన ఏదేని కమిటీకి దాని కర్తవ్య నిర్వహణకై వీలు కలిగించు సౌకర్యములనన్నింటిని సభ సమకూర్చవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పరచబడిన ఏదేని కమిటీ రిపోర్టును, కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి గడువులో మరియు ఆ రీతిలో ఆ ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(4) అట్టి పునర్విలోకనము లేక మూల్యాంకనము జరుపు సమయమున హాజరగుటకును, ఆకర్ణింపబడుటకును హక్కు కలిగిన ఒక ప్రతినిధిని నియమించుటకు సభ హక్కు కలిగి ఉండవలెను.

(5) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పరచబడిన ఏదేని కమిటీ చేసిన పునర్విలోకనము లేక మూల్యాంకనము యొక్క ఫలితమును గురించి దాని రిపోర్టులో వెల్లడింపబడిన ఏదేని విషయమున కేంద్ర ప్రభుత్వము ఆ సభాధ్యక్షుని సంబోధించవచ్చును, మరియు దానిపై తీసికొనిన చర్య ఏదేని ఉండినచో దానిని ఆ సభాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వమునకు తెలియపరచవలెను.

(6) ఉపపరిచ్ఛేదము (5) ననుసరించి, ఏదేని విషయమును గూర్చి కేంద్ర ప్రభుత్వము ఆ సభాధ్యక్షుని సంబోధించిన పిమ్మట ఆ అధ్యక్షుడు యుక్తమైన సమయము లోపల ఆ విషయమున కేంద్ర ప్రభుత్వము తృప్తిచెందు రీతిగ చర్య తీసికొననియెడల, విశదీకరణలను అందజేయుటకు లేక విన్నపములు చేసికొనుటకు సభకు అవకాశము కలుగజేసిన పిమ్మట, రిపోర్టులో పేర్కొనిన ఏ విషయములోనైనను ఆవశ్యకమని తాను తలచునట్టి ఆదేశములను కేంద్ర ప్రభుత్వము జారీ చేయవచ్చును, మరియు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో, లేక సభయొక్క జ్ఞాపన పత్రములో లేక నియమములు మరియు వినియమములలో, ఏమియున్నప్పటికిని, అట్టి ఆదేశములను సభ పాటించవలెను.

(7) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పరచబడిన ఏదేని కమిటీ సభ్యులకు కేంద్ర ప్రభుత్వము ఉత్తరువు ద్వారా, నియతము చేయు బత్తెములు చెల్లించబడవలెను మరియు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో లేక సభయొక్క జ్ఞాపన పత్రములో, లేక నియమములు మరియు వినియమములలో ఏమియున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో అట్టి కమిటీచే నియోగించబడిన ఎవరేని వ్యక్తికి (ఏదేని జీతము, ప్రతిమూల్యము, లేక బత్తెములు చెల్లింపవలసి ఉన్నయెడల వాటిని కలుపుకొని) అట్టి కమిటీ కార్యనిర్వహణలో అయిన ఖర్చులతో సహా అట్టి బత్తెములు సభయొక్క నిధుల నుండి చెల్లింపబడవలెను.